మా అక్షరాలు - నిజాల నిప్పు కణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజిలు - 8
సంచిక : 229 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

### దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):



దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి మిగతా 2లో..

## సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు
బెటాలియన్ పోలీస్ సిబ్బందిని తొలగింపు
ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు
సిఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం

వార్తా 2లో..





రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి
ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఎస్ హరీష్

## 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

- ముగ్గురు ఐఎఫ్ఎస్ అధికారులు సహా సీనియర్లకు స్థానచలనం
- ఇంచార్జుల కొరత తీర్చేలా పలువురికి కీలక పోస్టులు
- రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి
- ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఎస్ హరీష్
- యాదాద్రి కలెక్టర్ హన్మంతరావు
- పురపాలక శాఖకు టీకే శ్రీదేవి
- త్వరలో మరికొన్ని బదిలీలకు అవకాశం

2

## ఎట్టకేలకు 2025లో జనగణన!

వార్తా 2లో..

## హైదరాబాద్‌లో నెలరోజుల పాటు ఆంక్షలు

- నగరంలో సృష్టించేందుకు కొందరు కుట్రలు
- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు

హైదరాబాద్, (ప్రజా మంటలు):

హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.



## 'గగన్‌యాన్' 2025లో కాదు.. 2026లో..

- మిషన్‌పై ఇస్రో కొత్త షెడ్యూల్ - ప్రకటించిన సంస్థ చైర్మన్ సోమనాథ్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య మిగతా 2లో..



## ఆగని బెటాలయిన్ పోలీసుల నిరసన

- సచివాలయముట్టడికి యత్నం
- పలువురి అరెస్ట్

హైదరాబాద్, (ప్రజా మంటలు):

రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

- జర్మనీ నుంచి ఇక ఏటా 90వేల వీసాలు - గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ

వడోదర (ప్రజా మంటలు):

యావత్ ప్రపంచం భారత్ వైపు ఆసక్తిగా చూస్తోందని, భారత్ మాటలను ప్రపంచ దేశాలు అత్యంత శ్రద్ధతో వింటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నాయన్నారు.




భారత్‌తో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయన్నారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని మిగతా 2లో..

### సి-295 తయారీ కేంద్రంతో మేకిన్ ఇండియా నినాదం బలోపేతం

వార్తా 2లో..



## రష్యా - ఉక్రెయిన్ వార్‌కు చెక్ పెట్టేలా మోదీ అడుగులు..


- రష్యా,ఉక్రెయిన్ చర్చలు

భారత్‌లోనే జరగొచ్చు : జెలెన్‌స్కీ

కీవ్ (ప్రజా మంటలు):

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపే శక్తి సామర్థ్యాలు భారత ప్రధాని నరేంద్రమోదీకి ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ పేర్కొన్నారు.ఓ భారత మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ మోదీకి ప్రపంచవ్యాప్తంగా గొప్ప గుర్తింపు ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్ చర్చలు మిగతా 2లో..

## ప్రజా నాడి




## అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న గోపులాపూర్ వైన్స్ ను సీజ్ చేయండి

- రోజుకు వేలల్లో - నెలకు లక్షల్లో - ఏడాదికి కోట్లల్లో దోపిడీ
- స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున్నారని ఆరోపణ
- లైసెన్స్ రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు
- బుగ్గారం విడిసి, యండిసి ల న్యాయ పోరాటం
- జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు



బుగ్గారం/జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :



యం.ఆర్.పి. కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ పేద ప్రజలను దోచుకుంటున్న గోపులాపూర్ లోని "శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ( జె.టి.ఎల్. 042 )" ను సీజ్ చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు బుగ్గారం విడిసి, ఎండిసి ల ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుగ్గారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. ఈ వైన్స్ ద్వారా మండలంలోని 11 గ్రామాలలో గల బెల్ట్ షాప్ లకు అక్రమంగా, నాణ్యత లేని నాసిరకం - కల్తీ మద్యంను, ఎంఆర్ పి కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి దుకాణం యొక్క మద్యం లైసెన్స్ రద్దు చేయాలని, లైసెన్స్ దారునిపై, లీజ్ కు తీసుకున్న మద్యం దలారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులకు హోల్ సేల్ ధరలకు మద్యం ఇవ్వాల్సింది పోయి వారికి ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు అనగా క్వార్టర్ సీసాకు రూ.10, బీరు కు రూ.10, హాఫ్ సీసాకు రూ.20, మిగతా 3లో..

## పొలిట్రిక్స్

రాష్ట్రంలో ప్రవేశం
బుక్ పొలిటిక్స్ బ్రదర్,
రెడ్ అండ్ బ్లాక్
'బుక్కు'లతో బేజార్!
ఇరు పార్టీల మధ్య
బుక్కులతో బుల్లిష్,
నడిమిట్ల ఇరుక్కున్న
అధికారుల బేరిష్!

- న్యాలకంటి నారాయణ
9346200066

మొదటి పేజీ తరువాయి

## రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

## రష్యా - ఉక్రెయిన్ వార్‌కు చెక్ పెట్టేలా మోదీ అడుగులు..

భారత్‌లోనే జరగొచ్చని వ్యాఖ్యానించారు. రష్యా భారత్‌కు చవకగా సరఫరా చేస్తున్న ఇంధనం కొనుగోళ్లను ఆపడం ద్వారా మోదీ రష్యా దూకుడుకు కళ్లెం వేయగలరని ఆయన అన్నారు.మా దేశంపై యుద్ధం జరుగుతున్నందువల్ల ప్రత్యర్థితో చర్చలు జరపడం ఎంతో కీలకమైన విషయమన్నారు. ఇందుకోసం నవంబర్‌లో జరగనున్న రెండో ప్రపంచ శాంతి సదస్సుకు ముందు దేశం తనను తాను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ తన మొదటి శాంతి శిఖరాగ్ర సమావేశాన్ని స్విట్జర్లాండ్‌లో నిర్వహించింది. ఇందులో రష్యా మినహా 92 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.నవంబర్ 5న అమెరికాలో జరగనున్న ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే రష్యాకు మరింత సైనిక సహాయం అందుతుందని జెలెన్స్కీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే ఉక్రెయిన్‌పై తరచూ దాడులకు పాల్పడుతున్న రష్యాకు ఆయుధ, సైనిక సహాయం అందితే తమపై తీవ్రస్థాయిలో విరుచుకుపడే ప్రమాదం ఉందని అన్నారు. కాబట్టి తాము రూపొందించిన విక్టరీ ప్లాన్‌పై ప్రపంచ దేశాలు తక్షణం చర్చలు జరపాలని కోరారు. నాటో సభ్యత్వాన్ని వెంటనే ఇవ్వమని తాము కోరట్లేదని.. కేవలం ఆహ్వానం మాత్రమే అడుగుతున్నామని ఆయన అన్నారు.రష్యా అత్యాధునిక ఆయుధాలతో తమపై విరుచుకుపడుతుండటంతో గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పశ్చిమదేశాలను ఆయుధాల కోసం పలుమార్లు అభ్యర్థించారు. రష్యా భీకర దాడులతో అల్లాడిపోతున్న ఉక్రెయిన్‌కు తాము ఐదు వ్యూహాత్మక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇటీవల ప్రకటించారు. ఈ యుద్ధం నేపథ్యంలో అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నట్లుగా తెలుస్తోంది. అయితే అమెరికా ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థికసాయం అందించడాన్ని ట్రంప్ తప్పుపట్టారు.అమెరికా ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ కాకుండా రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ గెలిస్తే ఆయన రష్యాకు మద్దతిస్తారని.. దీంతో రష్యా ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో విరుచుకుపడే అవకాశం ఉంటుందని ఉక్రెయిన్ భావిస్తోంది.

## 'గగన్‌యాన్' 2025లో కాదు.. 2026లో..

ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గగన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## సి-295 తయారీ కేంద్రంతో మేకిన్ ఇండియా నినాదం బలోపేతం

**- గుజరాత్‌లోని వడోదరలో ప్లాంట్‌ను స్పెయిన్ ప్రధానితో ప్రారంభించిన ప్రధాని మోదీ**

వడోదర (ప్రజా మంటలు):

గుజరాత్‌లోని వడోదరలో సి-295 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రాన్ని ప్రధాని మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు.టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ దీనిని నెలకొల్పింది. ఐరోపాకు చెందిన ఈ సంస్థ బయటి దేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గతేడాది నుంచే భారత్‌కు చేరుకోవడం మొదలైంది. ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ 'మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. భారత్-స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్త మార్గంలో తీసుకెళుతున్నామని వెల్లడించారు. "ఇటీవల భారత్ ముద్దు బిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన జీవించి ఉంటే.. నేడు ఇక్కడ మన మధ్యే ఉండేవారు. ఎక్కడ ఉన్నా ఆయన దీనిని చూసి సంతోషిస్తారు" అని మోదీ నివాళి అర్పించారు.స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ మాట్లాడుతూ ఎయిర్‌బస్, టాటాల భాగస్వామ్యం భారత వైమానిక రంగ పురోగతికి బాటలు వేస్తుందన్నారు. ఇతర ఐరోపా దేశాలు భారత్‌కు వచ్చేందుకు ఇది ద్వారాలు తెరిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. నేటినుంచి కచ్చితంగా రెండేళ్లలో తొలి విమానం డెలివరీ చేస్తామని ప్రధానికి హామీ ఇచ్చారు. ఆ రోజు మళ్లీ ప్రధాని ఇక్కడికి వచ్చి దానిని ఆవిష్కరించేందుకు వీలుగా తేదీని రిజర్వ్ చేసేలా పీఎంవోను కలిసి పనిచేస్తామన్నారు. టాటా గ్రూప్‌నకు చెందిన 200 మంది ఇంజినీర్లు ఇప్పటికే స్పెయిన్‌లో శిక్షణ పొందుతున్నారన్నారు. తాము 40ఎస్ఎంఈలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కోసం 2012 నుంచే దివంగత రతన్ టాటా కృషి చేసినట్లు చెప్పారు. ఎయిర్ బస్ సంస్థతో స్నేహ సంబంధాలు నడిపి ఈ భాగస్వామ్యానికి పునాది వేశారన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మోదీ, పెడ్రో సాంచెజ్ వడోదరాలో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎక్స్‌లో స్పందిస్తూ అక్టోబర్ 28 భారత వైమానిక రంగంలో ప్రత్యేకమైన రోజుగా అభివర్ణించారు. దీని ప్రారంభోత్సవంలో ఆయన కూడా పాల్గొన్నారు.భారత్‌కు 56 సి-295 విమానాల సరఫరాకు 2021 సెప్టెంబరులో రూ.21,935 కోట్లకు ఒప్పందం కుదిరింది. ఇందులో 16 విమానాలు స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ సంస్థ కర్మాగారం నుంచి అందుతాయి. మిగతావి వడోదర యూనిట్‌లో సిద్ధమవుతాయి. కాలం చెల్లిన ఆవ్రో-748 విమానాల స్థానంలో భారత వాయుసేన వీటిని ప్రవేశపెట్టనుంది. సి-295కు సంబంధించిన విడిభాగాల ఉత్పత్తి హైదరాబాద్‌లోని 'మెయిన్ కన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ'లో ఇప్పటికే ప్రారంభమైంది.

# ఎట్టకేలకు 2025లో జనగణన!




**- 2026 వరకు కొనసాగనున్న ప్రక్రియ**

**- అనంతరం లోక్‌సభ స్థానాల పునర్విభజన ప్రక్రియ !**

**- కులగణనపై ప్రకటన చేయని కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):

జనగణనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. వచ్చే ఏడాది నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని, 2026 వరకు కొనసాగవచ్చని తాజాగా ప్రభుత్వవర్గాలు పేర్కొన్నాయి. అనంతరం లోక్‌సభ స్థానాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభమవుతుందని, అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి.ప్రతి పది సంవత్సరాలకోసారి ఆనవాయితీగా నిర్వహించాల్సిన జనగణన మూడేళ్లుగా ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. రాష్ట్రాలవారీగా, జాతీయస్థాయిలో రకరకాల అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి అమలుపరచడానికి ఈ జనగణనే కీలకం. కొవిడ్ సంక్షోభం 2021 సెన్సస్‌కు ప్రతిబంధకంగా మారింది. తర్వాత ఈ ప్రక్రియ వాయిదా పడుతోంది. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కొద్దినెలల క్రితం మాట్లాడుతూ.."తగిన సమయంలో ఈ ప్రక్రియను నిర్వహిస్తాం. దానిపై నిర్ణయం తీసుకున్న తర్వాత అది ఎలా జరుగుతుందో నేను ప్రకటిస్తాను. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో ఈ సర్వే ఉంటుంది" అని వెల్లడించారు. నిరుడు ఏప్రిల్‌లో చైనాను అధిగమించి అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఇండియా ఆవిర్భవించినట్లు ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ప్రస్తుతం చైనా జనాభా 142 కోట్ల కన్నా భారతీయ జనాభా రెండు కోట్లు అధికమన్నది ఒక అంచనాయే తప్ప.. కచ్చితమైన లెక్కలు లేవు. వేర్వేరు పథకాలకు సంబంధించి 2011 నాటి గణాంకాల ఆధారంగానే లక్ష్యాలు, వ్యయ అంచనాలు రూపొందిస్తున్నారు. తొమ్మిదేళ్ల వ్యవధిలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారన్న నీతి ఆయోగ్ లెక్కలు వెల్లడించాయి. సరైన గణాంకాలు లేకుండా ఈ ప్రకటన చేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అలాగే జనగణన ఒక కొలిక్కి వచ్చేదాకా నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణా ఆగాల్సిందే. ఇదిలాఉంటే.. కులగణన గురించి ప్రతిపక్షాల నుంచి తీవ్ర డిమాండ్లు వస్తున్నాయి. ఈ తరుణంలో తాజా వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సిఉంది.

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

ప్రసంగించిన ప్రధాని మోదీ.. భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని జర్మనీ చెప్పిందని, అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవడం మనచేతుల్లో ఉందన్నారు. "అభివృద్ధి సాగిస్తున్న కొద్దీ ప్రపంచ వేదికపై మన గౌరవం, ప్రభావం పెరుగుతుంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారత్‌వైపు కొత్త దృష్టితో ఆసక్తిగా చూస్తోంది. మన దేశ శక్తిసామర్థ్యాలను గుర్తిస్తోంది. మన మాటలను శ్రద్ధగా వింటోంది. ఇక్కడి అవకాశాల గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమ్రేలి జిల్లాలోని లాఠీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. మనతో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయన్నారు.భారత్‌లో పెట్టుబడులకు అవకాశం ఉందా? అని ప్రతి దేశం అడుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. మన దేశంలో గత వారం పర్యటించిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ కూడా భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు.

## ఆ ఫుట్‌బాల్ ఫీవర్ భారత్‌లోనూ ఉంది ప్రధాని మోదీ

లాలిగా టోర్నీలో భాగంగా రియల్ మాడ్రిడ్ జట్టును బార్సిలోనా 4-0 తేడాతో ఓడించింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్ విజయం తాలుకా ప్రతిధ్వనులు ప్రపంచవ్యాప్తంగా వినిపించాయి. అవి గుజరాత్‌నూ చేరాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఆ విషయం ప్రస్తావించారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ గుజరాత్‌లోని వడోదర పర్యటన సందర్భంగా.. స్పానిష్ ఫుట్‌బాల్ ఆటకుండే ఆదరణపై మోదీ స్పందించడం విశేషం. రియల్ మాడ్రిడ్‌పై బార్సిలోనా సాధించిన విజయాన్ని మోదీ ప్రస్తావిస్తూ.. ఈ మ్యాచ్ గురించి స్పెయిన్‌లో మాదిరిగానే భారత్‌లోనూ ఎంత ఉద్వేగభరితంగా చర్చించుకున్నారని వివరించారు."స్పానిష్ ఫుట్‌బాల్ ఆటను భారత్ ప్రజలు ఎంతో ఇష్టపడతారు. నిన్న జరిగిన రియల్ మాడ్రిడ్, బార్సిలోనా మ్యాచ్ గురించి ఇక్కడా చర్చించుకున్నారు. బార్సిలోనా అద్భుత విజయం ఇక్కడ కూడా చర్చనీయాంశమైంది. ఈ రెండు క్లబ్‌ల అభిమానుల మధ్య సరదా వాతావరణం స్పెయిన్‌లో మాదిరిగానే భారత్‌లోనూ నెలకొందని నేను చెప్పగలను" అని వడోదర రోడ్‌షోలో ప్రసంగిస్తూ మోదీ వివరించారు. ఈ ప్రసంగం విన్న తర్వాత ప్రధాని మోదీ ఫుట్‌బాల్ పరిజ్ఞానంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆయన తన ప్రసంగంతో అందర్నీ ఆశ్చర్యపరిచారని కొనియాడుతున్నారు.ఇక ఈ రోడ్‌షోలో ఇద్దరు ప్రధానులు పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్ వరకూ 2.5 కి.మీ. మేర సాగిన ఈ రోడ్ షోలో ఇద్దరు నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ఉత్సాహంగా ముందుకు కదిలారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్‌ను వీరిద్దరూ కలిసి ప్రారంభించారు. అనంతరం చర్చలు జరిపేందుకు చారిత్రక లక్ష్మీవిలాస్ ప్యాలెస్‌కు బయలుదేరి వెళ్లారు. అక్కడ ఇరుదేశాల నేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చలు ఇరుదేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని మోదీ అన్నారు.

## 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, (ప్రజా మంటలు):

రాష్ట్రంలో మళ్లీ ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీలు జరిగాయి. ఈసారి 13 మంది ఐఏఎస్ ఆఫీసర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్లగొండ కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా హనుమంతరావు, పురపాలక శాఖ సంచాలకులుగా టీకే శ్రీదేవి, సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా మందా మకరందు, పర్యాటక శాఖ సంచాలకులుగా జెడ్ కే హనుమంతు, దేవాదాయ శాఖ సంచాలకులుగా హనుమంతకు అదనపు బాధ్యతలు, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్ హరీశ్, విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శి హరీశ్‌కు అదనపు బాధ్యతలు, ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు, డెయిరీ కార్పొరేషన్ ఎండీగా కే చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్ దిలీప్ కుమార్ నియమితులయ్యారు.

**రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన**
**డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్‌ఫర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

## సచివాలయ సిబ్బంది రెచ్చగొట్టే పోస్టులు పెడితే జాగ్రత్త!

- సెక్రెటేరియట్ చుట్టూ 2 కి.మీ.లవరకు 144 సెక్షన్ అమల్లో ఉంది
- పోలీసుశాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులను షేర్,లైక్ చెయ్యొద్దు
- సీఎస్‌వో కీలక ఆదేశాలు
- సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందని వెల్లడి
- తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరిక

హైదరాబాద్, (ప్రజా మంటలు):

తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు.సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాగా బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు.

## సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

హైదరాబాద్, (ప్రజా మంటలు):

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది. సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు. హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికారులు ముందుగానే అప్రమత్తం అయ్యారు.

# తెలంగాణలో రాజకీయ కలకలం

## ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు

## జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ



హైదరాబాద్, (ప్రజా మంటలు): జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇళ్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళానికే

- షర్మిలకు ఇచ్చిన 200కోట్లపై ఐడి ఎందుకు స్పందించదు
- 11 ఏళ్లుగా ఆర్థిక నేరస్థుడు బెయిల్‌పై ఉండడమేమిటి
- మాజీమంత్రి, టిడిపి నేత యనమల సూటి ప్రశ్న



అమరావతి,అక్టోబర్28 (ప్రజా మంటలు): తల్లి, చెల్లిపై కేసులేయడంతో వైకాపా అధ్యక్షుడు జగన్ పాతాళంలో కూరుకు పోయారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అని ఎద్దేవా చేశారు. ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని పేర్కొన్నారు. చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారన్నారు. షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు ఆయనకు ఎక్కడివని ప్రశ్నించారు. రూ.200 కోట్లు ఇచ్చానని పేర్కొన్నా.. ఐటీ, ఈడీ ఎందుకు స్పందించట్లేదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. ఒక ఆర్థిక నేరస్థుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేంటి? ఇప్పటికే అనేక మంది వైకాపాను వీడుతున్నారు. భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటి కలే. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకు తోడు కొత్త కేసులు ఆయనపై సిద్ధంగా ఉన్నాయని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని యనమల రామకృష్ణుడు అన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పద మన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 ప్రో కో కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడని అంటూ మండిపడ్డారు. అవినాష్ రెడ్డిని కాపాడటం కోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశారన్నారు. చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదని.. ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యారన్నారు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నారని.. వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయన్నారు. ఇప్పుడు ఏకంగా తల్లిని, చెల్లిని ఏడిపిస్తున్నాని.. సీఎంగా గత ఐదేళ్లలో 8 లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశారంటూ యనమల రామకృష్ణుడు ఆరోపణలు గుప్పించారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న గోపులాపూర్ వైన్స్‌ను సీజ్ చేయండి



ఫుల్లు సీసా మద్యం కు రూ.40 చొప్పున అధిక ధరలకు మద్యం ను – స్టిక్కర్ వేసి విక్రయిస్తున్నారని తెలిపారు. బెల్ట్ షాప్ ల వారు వారి లాభం కోసం క్వార్టర్ సీసాకు రూ.20, బీరు కు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున అధిక ధరలతో మండల వ్యాప్తంగా మద్యం ప్రియులను దోచుకోవడం జరుగుతోందన్నారు. మండల వ్యాప్తంగా ఇలా రోజుకు వేలల్లో – నెలకు లక్షలల్లో – ఏడాదికి కోట్లల్లో ఈ దోపిడీ జరుగుతోందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

అంతే కాకుండా వైన్స్ యజమానులు, లీజుకు తీసుకున్న మద్యం దళారులు భారీ వాహనాలలో అధికారుల కంటే ఎక్కువ స్థాయిలో బెల్ట్ షాప్ ల వద్దకు వచ్చి ఆకస్మిక తనిఖీల పేరుతో సోదాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సోదాల్లో ఆయా బెల్ట్ షాప్ లలో విక్రయిస్తున్న మద్యం సీసాలు మావేనా ....! కాదా....! అని నిర్ధారించుకుంటూ ఒకవేళ ఎవరి వద్దనైనా ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం సీసాలు దొరికితే సంబంధిత అధికారులకు పట్టించి తగు చర్యలు కూడా తీసుకుంటామని బెదిరింపులకు, భయ భ్రాంతులకు, ఇతర విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బెల్టు షాప్ దారులు వాపోతున్నట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులు భారీ వాహనాలలో వచ్చి నిర్వహించే ఈ తనిఖీలతో ఆయా గ్రామాల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనలకు గురి కావడం జరుగుతుందన్నారు. ఈ వైన్స్ ద్వారా లభించే మద్యం కు, ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం కు నాణ్యతలో చాలా తేడా ఉంటుందని, గోపులాపూర్ వైన్స్ లో లభించే మద్యం మొత్తం కల్తీగా, నాసి రకంగా ఉంటుందని మద్యం ప్రియులు వాపోతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.నీతి – నిజాయితీగా, న్యాయంగా, ధర్మ బద్ధంగా కొనసాగుతున్న మా బుగ్గారం విడిసి, యండిసి ల న్యాయ పోరాటంకు అధికారులు సహకరించి, బాధ్యులైన వారందరిపై తగు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను, ఇతర ఉన్నతాధికారులను కోరారు. విలేఖరుల సమావేశంలో బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు దసర్తి పూర్ణ చందర్, యాదవ సంఘం అధ్యక్షులు పరుమాల సత్తయ్య, పరుమాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.0

# కమ్యూనిస్టు నాయకుడు జనార్ధన్ మృతి పార్టీకి తీరని నష్టం

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు**



జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు) : జనగామ జిల్లా సిపిఐ సీనియర్ నాయకుడు. ఆదర్శ కమ్యూనిస్టు,ఎర్రజెండ ముద్దుబిడ్డ మంగళపల్లి జనార్దన్ అకాల మృతి సిపిఐ ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రధానంగా జనగామ జిల్లా ఉద్యమానికి తీరనిలోటని, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. మంగళపల్లి జనార్దన్ మృతదేహం పై పూలమాల వేసిన శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సభలలో శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో,ప్రధానంగా రాష్ట్ర రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీల అనుకూల వాతావరణం ఏర్పడిన రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ అనుకూల వాతావరణ ఏర్పడ్డ పరిస్థితుల్లో జనార్దన్ లేకపోవడం పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని, కార్మిక సమస్యలు అనేక భూ పోరాటాలు ఇళ్ల స్థలాల వంటి పోరాటాల్లో ఎన్నో పోరాటాలు చేసినా జనార్దన్ సేవలు కమ్యూనిస్టు పార్టీ ఏనాటికి మరువదని, ఒక ఎర్రజెండా ముద్దుబిడ్డగా జనగామ జిల్లా సిపిఐ పార్టీ ఉద్యమ నిర్మాణములో దీర్ఘకాలంగా పనిచేయడమే కాకుండా, ఎన్ని కుటుంబంలో ఎన్ని కష్టాలు వచ్చిన, రాజకీయాలలో ఎన్ని చెడు ధోరణులు ఏర్పడ్డా, పట్టిన ఎర్రజెండా వదలకుండా, చివరి శ్వాస వరకు ఒక కమ్యూనిస్టుగా నిలబడడం ఈ తరుణంలో ఎంతో గొప్ప ఆదర్శ నాయకుడిగా జనార్దన్ సేవలు మర్చిపోలే మనీ శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే, సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ, జనగామ జిల్లా సిపిఐ పార్టీ ఉద్యమంలో, ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా, అనేక బాధ్యతను పార్టీ అప్పగించిన, ఇచ్చిన పనిని పకడ్బందీగా అమలు చేసిన ఏకైక నాయకుడని రాజారెడ్డి అన్నారు, అలాగే కొన్ని మండలాల నిర్మాణంలో బాధ్యత వహిస్తూ, పార్టీ పెరుగుదలకు ఎంతో కృషి చేశారని అన్నారు. సిపిఐ పార్టీ జనగామ జిల్లా తరఫున వారి కుటుంబానికి అండగా ఎల్లప్పుడూ ఉంటామని వారి సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబానికి జిల్లా తరఫున సంతపసానుభూతిని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, బి కే ఏం యు జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ మోతె లింగారెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, గోప జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రామ్ దయాకర్, పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి, ఆది సాయన్న, జిల్లా నాయకులు సొప్పరి సోమయ్య, మోటే శ్రీశైలం . చామకూర యాకూబ్, చింత కింది అరుణ, రావుల సదానందం, కాబట్టి యాదగిరి, జువారి రమేష్, చల్లూజు మల్లేశం, పాతూరి ప్రశాంత్,జిడి ఎల్లయ్య. నీల కనకయ్య, ఎండి యూనస్, సముద్రాల రాజు, బంటు పాండు, గూగుల్ సఖి, గోల్కొండ నాగరాజు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు, జనార్దన్ మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి, బూడిద గోపి, రాపర్తి రాజు, చందు నాయక్ సాంబరాజు యాదగిరి, తదితరులు పూలమాలలు శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ రాజమౌళి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, తో పాటు బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు వచ్చి పూలమాల విచ్చే శ్రద్ధాంజలి ఘటించారు.

# టేబుల్ ఏజెండా పట్ల కౌన్సిలర్స్ పోడియం వద్ద కమిషనర్, చైర్మన్ ను నిలదీత

జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు) : మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన జనగామ మున్సిపల్ సర్వసభ సమావేశం నిర్వహించారు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ సమావేశానికి సంబంధిత అధికారులు ఎందుకు రాలేదని, ఎల్ ఆర్ ఎస్ విషయంలో సంబంధించిన వివరాలు ఇవ్వాలని అడిగినప్పుడు నిర్లక్ష్యంగా కమిషనర్ సమాధానం చెప్పడంపై పోడియం దగ్గర వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవ సభ్యులు అడిగిన దానికి సరైన సమాధానం చెప్పాలని నిలదీశారు. విజయ్ షాపింగ్ మాల్ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ ఆలస్యం వల్లే ఎక్కువ నష్టం జరిగిందని, మున్సిపల్ సిబ్బంది ని ప్రమాదం జరిగినచోట పెట్టి సహాయ సహకారాలు అందిస్తే బావుండునని అన్నారు.

టేబుల్ ఏజెండాలో కొందరి సభ్యులకు మాత్రమే పెట్టడం పట్ల కౌన్సిలర్స్ అందరు కూడా పోడియం దగ్గరికి వెళ్లి కమిషనర్ చైర్మన్ ను నిలదీశారు. కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి మాట్లాడుతూ వార్డులో ఎన్నిసార్లు చెప్పినా అండర్ పాస్ వర్కు పూర్తి చేయడం లేదని, అదేవిధంగా వార్డులో సీసీ డ్రైన్స్ పనులు ఉన్నా పట్టించుకోవడంలేదని వెంటనే పరిష్కరించాలని కోరారు.కౌన్సిలర్ వంగాల కళ్యాణి మాట్లాడుతూ వార్డులో టెండర్ అయినా పనులు కావడం లేదని అన్నారు. కౌన్సిలర్లు జక్కుల అనిత వాంకోతు అనిత మాట్లాడుతూ పేపర్లో వచ్చిన వాటిని పరిశీలించి భవిష్యత్తులో అలా జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేపర్లో అలా రాయడం కరెక్ట్ కాదని అన్నారు. పేపర్లో ఏమి తప్పు వచ్చిందో చెప్పాలని నిలదీశారు. కౌన్సిలర్ గంగరబోయిన మల్లేష్ మాట్లాడుతూ వాటర్ సప్లై లో ఉండవలసిన బిక్షపతిని శానిటేషన్ సెక్షన్ లో వేయడం వల్లే అవినీతి జరుగుతుందని, వెంటనే వాటర్ సప్లై సెక్షన్లో మార్చాలని అన్నారు.కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ మాట్లాడుతూ వేరే వారిలో వర్క్ పెడుతున్నారని, వార్డులో ఎందుకు పెడితే లేరని అన్నారు.కౌన్సిలర్ పేర్ని స్వరూప మాట్లాడుతూ వేరే వార్డు లో పనులు జరుగుతున్నాయని మేము అడుగుతే డబ్బులు లేవని చెబుతున్నారని మా వార్డులో ఎందుకు పనులు కావడం లేదని నిలదీశారు. కౌన్సిలర్ రామచందర్ మాట్లాడుతూ మున్సిపల్ లో శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారని ఎక్కడెక్కడ పనిచేస్తున్నారని జవాన్లు సరైన పద్ధతిలో పనిచేయడం లేదని నిలదీశారు.కౌన్సిలర్ బండ పద్మ మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువగా ఉందని, గతంలో ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని కుక్కల వలన బయటకు రావాలంటే కూడా పిల్లలకు కాకుండా పెద్దలకు కూడా ఇబ్బంది అవుతుందని అన్నారు. కౌన్సిలర్ మంత్రి సుమలత మాట్లాడుతూ ఎజెండాలని అంశాలు అందరికీ సమానంగా పెట్టాలని పక్షపాతం చూపించకూడదని అన్నారు.కౌన్సిలర్ పాండు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్లో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజలకు ఇబ్బంది అవుతుందని, వెంటనే సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ కోతుల బాధ విపరీతంగా ఉందని వెంటనే పరిష్కరించాలని చెప్పి అన్నారు. కమిషనర్ ఒక సందర్భంలో మాట్లాడుతూ కొందరి వలన నేను పనులు చేయలేకపోతున్నానని మీరు సైలెంట్ గా ఉంటే పనులు పూర్తిస్థాయిలో చేయగలరని అన్నారు. ఈ సందర్భంగా దాదాపు అందరూ కౌన్సిలర్లు లేసి ఎవరు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని చెప్పాలని నిలదీశారు. సమయం వచ్చినపుడు చెప్తానని కమిషనర్ అన్నారు. ఎజెండాలు టేబిల్ జెండాల అన్ని



అంశాలు పాస్ చేస్తూ ప్రతి వార్డు కు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి ఈ చంద్రమౌళి, ఏఈ మహిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య మేనేజర్ రాములు పాటు వైద్య, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ధన త్రయోదశి తో దీపారాధనకు శ్రీకారం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494





దీపావళి పండగ సందర్భంగా వరుసగా ఐదు రోజులు పర్వదినాలుగా భావించ బడుతున్న క్రమంలో మొదటిదైన ధన త్రయోదశి ప్రాముఖ్యతను సంత రించుకున్నది. ఆది వైద్యుడైన ధన్వంతరి జయంతి కావడం చేత ధన్వంతరి త్రయోదశిగా భావిస్తారు. అందుకే వైద్యులు ఘనంగా పూజిస్తారు. మహావిష్ణువు వామనావతారం ధరించి, బలిచక్రవర్తిని పాతాళానికి అణగదొక్కిందీ ఈరోజేనని ప్రతీతి. అందుకే 'త్రివిక్రమ త్రయోదశి'గా పిలవడమూ పరిపాటి. ఈ రోజుకు ధన్వంతరీ త్రయోదశి, యమ త్రయోదశి, కుబేర త్రయోదశి, ఐశ్వర్య త్రయోదశి వంటి పేర్లూ ఉన్నాయి. 'అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. అకాల మత్యుభయాలు లేకుండా, సిరి సంపదలతో విలసిల్లాలి' అనే శుభాకాంక్షలకు నేపథ్యమే ధనత్రయోదశి పర్వదినం. సంపదలతో తుల తూగడానికి లక్ష్మీదేవినీ, సంపూర్ణ ఆరోగ్యంకోసం ధన్వంతరినీ, సుస్థిర ఆర్థిక వృద్ధికి కుబేరుణ్నీ, అపమృత్యు బాధలు తొలగడానికి యమధర్మరాజును వివిధ రీతుల్లో ధన త్రయోదశినాడు పూజించడం సాంప్రదాయం. గుజరాతీయులకు సంవత్స రాది. అమావేర్ జ్యోతిషీ త్రయోదశిగా పేర్కొంది. అనగా పదమూడవ తిథి, పాశ్చాత్యులు పదమూడవ సంఖ్య మంచిది కాదని భావిస్తుండగా, హిందువులు మాత్రం మంచి రోజుగా తలుస్తారు. ధన త్రయోదశిని గుజరాతీయులు "ధన్ తేరస్" అని పిలుస్తారు. పొరుగు వారైన మహారాష్ట్రులు ధన త్రయోదశిని గొప్పగా జరుపు కుంటారు. ఆంధ్రావనిలోనూ పవిత్రమైన దినంగా ఆచరిస్తారు. ఈరోజు తమ ఇళ్ళను శుభ్ర పరుస్తారు. అలికి, కడిగి, ఇళ్ళముందు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దుతారు. శుచిగా, శుభ్రంగా ఉంచితే లక్ష్మీదేవి తమ ఇంటికి రాగలదని విశ్వాసం. ఈనాటి నుండి దీపాలను వెలిగించడం ప్రారంభం అవుతుంది. ఈనాడు అభ్యంగన స్నానం చేసి, మంచి బట్టలు వేసుకుని, సుగంధ ద్రవ్యాలు రాసుకుని, ధన పూజ చేస్తారు. ఇంట్లో ఉన్న బంగారు, వెండి వస్తువులను పాలతో కడుగుతారు. శుభ్రంగా పూజా స్థలంలో ఉంచుతారు. షావుకార్లు వ్యాపారులు ఈదినం తమ సరుకుల నిలువ, రొక్కం నిలువ సరి చూసుకుని, లక్ష్మీ పూజ చేస్తారు. గుజరాత్, మహారాష్ట్రలలో, మాళవదేశంలో పండగ ఆచరణ అనాదిగా ఉంది. దీపావళి నుండి కొత్త ఖాతాలు, లెక్కలు ప్రారంభిస్తారు. వర్షాలు చాలా వరకు వెనకపట్టు పడుతుండడంతో, ఇక్కకు వెల్లవేసి, అలంకరణలు చేస్తారు. యమలోకం లోని పితరులు కూడా ఈ పండగకు తమ పూర్వ గృహాలకు తిరిగి వస్తారని మాళవ దేశస్తుల విశ్వాసం. ధన త్రయోదశి నాడు సాయంకాలం తమ ఇళ్ళ ముందు దక్షిణ దిశగా దీపాలు ఉంచుతారు. వచ్చే పితృ దేవతలకు దీపాలు దారి చూపిస్తా యని నమ్మకం. ఇంటి యజమాని, తల్లిదండ్రులు ఉంటే దక్షిణ దిక్కుగా పెట్టరు. ఈనాడు ఇంటిలో ఒక్క దీపమైనా పెడతారు. వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సహస్ర నామార్చ నలు, లక్ష్మీ సూక్త మూలమంత్ర సంపుటీకరణం శ్రీసూక్త పూజలు గావిస్తారు. ప్రత్యేక దీపాలంకరణ ఆరాధనలు నిర్వహిస్తారు. ఆయుర్వేద విజ్ఞానానికి ధన్వంతరి ఆరాధ్య దైవం. క్షీరసాగర మథనం సమ యంలో మహావిష్ణువు అంశావతారంగా అమృత కలశ హస్తుడై సమస్త జనావళికి రోగ నివారణ ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదించడానికి ధన్వంతరి ఆవిర్భవించిన దినాన్ని హిందువులు ధన త్రయోదశి అని పండుగ జరుపుకుంటారు. గృహాలలో, నదీ సాగర తీరాలలో, వైద్య శాలలలో తూర్పు దిక్కుగా కలశ స్థాపన చేసి, ధన్వంతరిని ఆవాహన గావించి, ధన్వంతరిని ధ్యానించాకనే యథాశక్తి షోడశోపచార సహిత పురుశసూక్త విధానంతో అర్చన జరిపి, మత్స్య పురాణాంతర శ్లోక పఠనం చేసి, గరుడ పురాణాంతర్గత ధన్వంతరి సార్థకత కథ పారాయణం చేసి, వైద్యులకు, పెద్దలకు తాంబూలాలు సమర్పించి, ఘృతయుక్త పెసర పులగం నివేదన చేసి, భుజించడం ఆచారం. అలాగే లక్ష్మీదేవి ధనప్రదాతగా ఆవిష్కారమైన రోజుగా, దన త్రయోదశినాడు బంగారు, వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దీంతో ఏడాది పొడవునా తమకు ధనలక్ష్మీ కృపాకటాక్షాలు చేకూరుతాయని విశ్వసిస్తారు.

## భయం మాటు బతుకులు!

నీళ్లంటే భయం...
మునిగిపోతామేమోనని!
నీటిలో దిగకుండా ఉండలేము!!

ఎత్తైన ప్రదేశం అంటే భయం..
జారీ పడిపోతామేమోనని!
ఎత్తైన ప్రాంతాలు ఎక్కకుండా ఉండలేము!!

కుక్క అంటే భయం..
కరుస్తుందేమోనని!
దాన్ని పెంచకుండా ఉండలేము!!

చీకటి అంటే భయం
దయ్యాలుంటాయేమోనని!
అప్పుడప్పుడు చీకట్లో ఉండక తప్పదు!!

బొద్దింకటే భయం
అదేమన్నా చేస్తుందేమోనని!
వంటగదిలో మన కాళ్ళ మీద నుంచి వెళ్తూనే
ఉంటాయి!!

పామంటే భయం
కాటు వేస్తుందేమోనని!
వర్షాకాలం లో అవి మన నివాసాలలో
చొరబడుతూనే ఉంటాయి!!

నిజానికి భయం అనేది ఏదీ లేదు
మన మనసులో ఏర్పడిన అభద్రతాభావమే
మన భయానికి కారణం!!

- ఏడుకొండలు కళ్ళేపల్లి,
మచిలీపట్నం, 9490832338

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు
ధన త్రయోదశికి
ఆఫర్లు ప్రకటించిన వ్యాపారులు

హైదరాబాద్, (ప్రజామంటలు):
దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷–తరం వందల్లో తగగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెళిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కష్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకు తావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించు కోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఃఎ÷ూ) హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో అత్యంత విశ్వసనీయమైనది. బంగారం స్వచ్ఛతను ఈ మార్క్ నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది. హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని



డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి. నాణ్యతను తరచుగా క్యారెట్‌లలో కొలుస్తారు. సాధారణంగా ధన త్రయోదశి సమయంలో 22 క్యారట్ల బంగారాన్ని ఎక్కువగా కొంటుంటారు. అయితే 24 క్యారెట్ల బంగారం ఎక్కువ నాణ్యత కలిగివుంటుంది. బంగారం నాణ్యతను అక్కడికక్కడే వేగంగా గుర్తించేందుకు అయస్కాంతాన్ని ఉపయోగించవచ్చు. నిజమైన బంగారం అయస్కాంతానికి అతుక్కోదు. ఒకవేళ అతుక్కున్నా అటు ఇటు కదలాడినా అది స్వచ్ఛమైనది కాదని అనుమానించవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే బంగారు బరువు, క్యారెట్, హాల్‌మార్క్ ధృవీకరణతో కూడిన పూర్తి బిల్లును నగల వ్యాపారి నుంచి తీసుకోవాలి. భవిష్యత్తులో అమ్మకాలు లేదా విక్రయాల విషయంలో ఈ బిల్లు ఉపయోగపడుతుంది.



## మంత్రి పొంగులేటికి సీఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్, (ప్రజామంటలు):
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు.

# ఆర్థిక విధానాలను ఎన్‌డి పక్షాలు చర్చించాలి !

డిజిటల్ అరెస్ట్‌లు ..పారాహుషార్..!
డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ–ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ–ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ–ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి : కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు): గ్రీవెన్స్ లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.

ఈనాటి గ్రీవెన్స్ లో మొత్తం 38 దరఖాస్తు లు వచ్చాయి. అందులో కొన్నింటి వివరాలు...

1)పాలకుర్తి మండలం లోని వల్మిడి గ్రామ మత్స్య కార్మిక కుటుంబానికి చెందిన గంట కవిత తన భర్త ప్రభాకర్ ప్రమాదవశాత్తూ మరణించాడని...తన భర్త వల్మిడిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నాడనీ, తన కుటుంబ పోషణ భారంగా మారడంతో ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులను ఇప్పించి, అదే సహకార సంఘంలో సభ్యత్వం ఇప్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

2)రాజవరం గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన బైరగోని రాజేశ్వరి తన భర్త లక్ష్మయ్య 2020 వ సంవత్సరంలో మరణించాడని, తనకి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు.

3)శాతపురం గ్రామం పాలకుర్తి మండలానికి చెందిన బైరెల్లి శ్రీను తన కుమార్తె లాస్య కి సాంఘిక సంక్షేమ హాస్టల్ పాలకుర్తి లో 7వ తరగతి చదవడానికి సీటు ఇప్పించాలని కలెక్టర్ కి కోరారు.

4) వంగాలపల్లి గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన వీరవరం రాజిరెడ్డి బిల్డింగ్ పర్మిషన్ TSBPASS ( తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం) కొరకు అప్లై చేసుకున్నారు. దానిని పరిశీలించి పర్మిషన్ ఇప్పించ వలసిందిగా కలెక్టర్ ని కోరారు.

ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 సుశీల, ఆర్ డి ఓ లు వెంకన్న, కొమురయ్య, కలెక్టరెట్ AO మన్సూరి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



జనగామ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన షాపింగ్ మాల్ ను సందర్శించిన జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి..



ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల షాపు యజమాని తండ్రి ఈ విపత్తును తట్టుకోలేక గుండెపోటుతో మరణించగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.




## గాంధీలో మరో 28 సీసీ కెమెరాల ఏర్పాటు

సికింద్రాబాద్, అక్టోబర్ 28 ( ప్రజామంటలు ) : గాంధీ ఆసుపత్రిలో నూతనంగా సోమవారం మరో 28 సీసీ కెమెరా లను ఏర్పాటు చేశారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్ లో సూపరింటెండెంట్ ప్రొ. రాజకుమారి ప్రారంభించారు. ఇప్పటివరకు వీటిని కలుపుకొని మొత్తం 148 సీసీ కెమెరాలు పనిచేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, నేరాల దర్యాప్తులో సీసీ కెమెరాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. చిలకల గూడ ఏసీపీ జైపాల్ రెడ్డి సీఐ అనుదీప్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కే సునీల్ కుమార్, ఆర్ఎమ్ఓ వన్ డా. శేషాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ జిల్లా జేపీసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు తండ్రి మంగళంపల్లి జనార్ధన్ మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలియచేసిన జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.



## ఇంద్రసేనారెడ్డికి నివాళులు అర్పించిన రాజేశం గౌడ్, వికాస్

హైదరాబాద్ అక్టోబర్ 28 (ప్రజా మంటలు) : కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ "ఇంద్రసేనా రెడ్డి" గారి మృతిపట్ల మాజీ మంత్రి మొదటి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్, లోక్ జనశక్తి పార్టీ కొమ్మినేని వికాస్ సంతాపం తెలియజేశారు. యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఎంతో సేవ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఇంద్రసేనా రెడ్డి చురుగ్గా పాల్గొన్నారు. ఇంద్రసేనా రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ , వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఓ. యూ. వైస్ ఛాన్సలర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు) : ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మోలుగురం కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు, జనగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,మాల మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్,తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ వినోద్ కుమార్.

## కాలిపోయిన షాపులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి




జనగామ అక్టోబర్ 28 (ప్రజామంటలు) : జనగామ జిల్లా కేంద్రంలో ఫైర్ అనుమతులు లేని కనీస అనుమతులు పాటించని షాపింగ్ మాల్స్ బట్టల దుకాణాలపై సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని వాటిని తక్షణం సీజ్ చేయాలి జిల్లా కేంద్రంలో విజయ శ్రీలక్ష్మి ఎస్ ఆర్ బ్రదర్స్ షాపింగ్ మాల్ షార్ట్ సర్క్యూట్ ద్వారా తీవ్రమైన అగ్ని ప్రమాదం ఏర్పడి నిన్న భారీ ఆస్తి నష్టం వాటిల్లిందని, దీనికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అన్నారు. జనగామ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో షాపింగ్ మాల్స్ పుట్టగొడుగుల్లా అనుమతులు ఉన్నాయి కానీ ఏ ఒక్క షాపింగ్ మాల్ కు ఫైర్ ఇంజన్స్ చుట్టూ తిరిగేంత ప్లేసు లేకుండా ఇరికిన ఉన్నాయి అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జనగాం పట్టణంలో దారం నాగయ్య కళ్యాణ్ సిల్క్ శుభమస్తు షాపింగ్ మాల్ వైభవ్ సిల్క్ సుగుణ ఎంపోరియం మోర్ సూపర్ మార్కెట్ ఇంకా అనేక వ్యాపార సముదాయాలను పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ సూపర్ మార్కెట్స్ వీటన్నిటికీ పర్మిషన్లు ఉన్నాయా లేవా తనిఖీలు చేయాలని అన్నారు అలాగే జనగామ పట్టణంలో అత్యాధునిక ఫైర్ ఇంజన్లు ఐదింటిని తెప్పించి పెట్టి వాటికి సిబ్బందిని ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం పందిళ్ల కళ్యాణి పల్లెర్ల లలిత బొట్ల శ్రావణ్ నాయకులు పాము శ్రీకాంత్ పోతులూరి కనుక చారి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు మీకు తాగుబోతుల్లాగా కనబడుతున్నారా సంజయ్?

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రశ్న



కోరుట్ల అక్టోబర్ 28 (ప్రజామంటలు) : తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు తాగుబోతులాగా కనపడుతున్నారా సంజయ్ ? అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నిల దీశారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నిన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పత్రికా విలేకరిని ఒక మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ సమాజం మీకు తాగుబోతులుగా కనిపిస్తున్నారా.. ?అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ను నిలదీశారు.మీ ఇళ్లలో కుటుంబ సభ్యులందరూ కూర్చుని తాగే సంస్కృతి మీకు ఉందేమో కానీ తెలంగాణ సమాజానికి దీన్ని అంట కట్టకండి అని అన్నారు విలేకరుల పట్ల ఎందుకు అంత ఉద్రేకంగా ప్రవర్తిస్తున్నాడో ఎమ్మెల్యే సంజయ్ కి కూడా అర్థం కావడం లేదని ఆయన మానసిక రుగ్మత బయట పెట్టుకున్నాడని కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా తమకు ఇటీవల మెటుపల్లికి చెందిన ఒక వైద్యుడు చెప్పిన విషయం జువ్వాడి కృష్ణారావు విలేకరులకు చెబుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని ఒకే విషయాన్ని పలు సందర్భాల్లో పలుమార్లు చెబుతూ పలుమార్లు ఖండిస్తూ ఉంటాడని, కొన్ని విషయాలపట్ల ఉద్రేకంగా ఊగిపోతుంటాడని, ఆ తర్వాత ఆ విషయాలను పూర్తిగా మర్చిపోతాడని ఇతనికి సరైన చికిత్స అవసరమని ఆ వైద్యుడు సూచించినట్టు తెలిపారు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తక్షణం నీకున్న మానసిక రుగ్మతకు చికిత్స తీసుకోమని లేకపోతే నీ ప్రవర్తన ఇలాగే ఉంటే పత్రికా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారని, కోరుట్ల నియోజకవర్గ పరువు తీస్తున్నాడని ఎమ్మెల్యేని జువ్వాడి కృష్ణారావు దుయ్యబట్టారు.

# ఫుడ్ పాయిజన్ తో ఐదుగురికి తీవ్ర అస్వస్థత

**చికెన్ మోమోస్ తిని ఆసుపత్రి పాలు**

**3 రోజులుగా దవఖానలో ట్రీట్మెంట్**



సికింద్రాబాద్ అక్టోబర్ 28 (ప్రజామంటలు) : మోమోస్ తిన్న ఐదుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.గత 4 రోజుల క్రితం సెక్రటేరియట్ అంబేద్కర్ భారీ విగ్రహం సమీపంలోని ఫుడ్ స్టాల్ లో చికెన్ మోమోస్ తిన్న బన్సీలాల్ పేట కు చెందిన వినయ్ (33), దీప్తి(30), లతో పాటు విద్యార్థులు మితేష్(19),షణ్ముకప్రియ(16), తన్విత్రశ్రీయ (13)లు తెల్లవారి కడుపునొప్పి, విరేచనాలతో పద్మారావునగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. రెండు రోజుల ట్రీట్మెంట్ తర్వాత ఇంటికి వెళ్ళిన వీరు తిరిగి అస్వస్థతకు గురికావడంతో కవాడిగూడ లోని మరో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఇంకా ఇప్పటికీ వీరికి ట్రీట్మెంట్ కొనసాగుతునే ఉంది.

**ఇష్టారాజ్యంగా ఫుడ్ స్టాల్స్ నిర్వహణ:**

సిటీలో అనుమతి లేని ఫుడ్ స్టాల్స్ను మూసివేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల రోడ్డు పక్కన విచ్చలవిడిగా వెలుస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జీహెచ్ఎమ్సీ ఫుడ్ సెఫ్టీ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే సిటీలో చాలామంది ఇష్టారాజ్యంగా ఫుడ్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నారు. ఫుడ్ సెంటర్ లల్లో కనీస శుభ్రత ప్రమాణాలు పాటించకుండా, చెడిపోయిన కూరగాయలు, కుళ్ళిపోయిన నాన్ వెజ్ లతో చేస్తున్న వంటకాలు తింటున్న జనాలు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. కాలం చెల్లిన మసాలాలు, కల్తీ నూనెలు, నాసిరకం ఫుడ్ ప్రొడక్ట్ లను వాడే సంఘటనలు ఇటీవల ఫుడ్ సెంటర్ లల్లో సాదారణంగా మారాయి. ఇటీవల సిటీలో చాలా హెటల్స్, ఫుడ్ సెంటర్ లపై ఫుడ్ సెఫ్టీ అధికారులు దాడులు చేసి, నోటీసులు ఇస్తూ, ఫైన్ లు వేస్తున్నప్పటికీ పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెడిపోయిన ఆహార పదార్ధాలతో వండుతున్న వంటకాలు తింటున్న జనాలు ఫుడ్ పాయిజన్ కు గురై ఆసుపత్రుల్లో చేరుతూ వేలు, లక్షల రూపాయలు ఆసుపత్రి బిల్లులు కడుతున్నారు. మరోవైపు ఆరోగ్యం క్షీణించి కొన్ని సార్లు చనిపోయిన సంఘటనలు కూడ ఉన్నాయి. ఇప్పటికైన జీహెచ్ఎమ్సీ ఫుడ్ సెఫ్టీ అధికారులు సిటీలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అనుమతులు లేని ఫుడ్ స్టాల్స్ ను మూసివేయించి, కఠిన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా ఫుడ్ స్టాల్స్ ను తనిఖీలు చేస్తూ, కనీస నాణ్యత ప్రమాణాలను హెటల్స్ యజమాన్యాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా బి.ఎస్ లత

- **జగిత్యాల అదనపు కలెక్టర్ రాంబాబు బదిలీ**

**జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :** జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబును సూర్యాపేట జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 70 మంది రెవెన్యూ అధికారుల బదిలీలు కాగా అందులో 24 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 46 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది., స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హెూదా కలిగి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబును సూర్యాపేట అదనపు కలెక్టర్ బదిలీ చేసిన ప్రభుత్వం అక్కడ పనిచేస్తున్న అదనపు కలెక్టర్ బి.ఎస్ లతను జగిత్యాల కు బదిలీ చేశారు. బి.ఎస్ లత గతంలోనూ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు. కాగా కోరుట్ల ఆర్డిఓగా దివాకర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.





# జాతీయ మాల మహానాడు ఎల్కతుర్తి మండల కమిటీ ఎన్నిక

**ఎల్కతుర్తి అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :** జిల్లా అధ్యక్షులు దావ రవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య. వెన్న రాజు లు హాజరైనారు. వేరు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను మరియు రిజర్వేషన్లను న్యాయబద్ధంగా కేటాయించాలని కోరారు మండల కమిటీ అధ్యక్షులుగా పప్పుల గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా:- బత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నక్క సాంబరాజు, మద్రి అమరేందర్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్, కోశాధికారిగా గూడెం సురేందర్, ప్రచార కార్యదర్శులుగా గూడెం నాగరాజు, పాశం సదానందం, గౌరవ సలహాదారులుగా నిమ్మల మనోహర్,మద్రి శ్రీనివాస్, గడ్డం రాజమౌళి, సోషల్ మీడియా సెక్రెటరీగా పార్లపల్లి పృథ్వీరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కర్రె కుమారస్వామి, జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా కర్రె తిరుపతి రాజేష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాపాదయాత్ర రూట్ మ్యాప్ ఓబులేషన్ ఇంచార్జ్ ఎలుక ఆంజనేయులు. పాదయాత్ర రూట్ ఫుడ్ ఇంచార్జ్ కన్వీనర్ మేడి మహేష్. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ దామెర సత్యం.జాల శ్రీనివాస్. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పనికల శ్రీనివాస్. హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరే కిషోర్ లు పాల్గొన్నారు.

# చాంద్ పాషా జీవితం స్ఫూర్తిదాయకం..

## 'గల్ఫ్ గాయం' - ఇంకెన్నాళ్లీ కన్నీళ్లు..

## చాంద్ పాషా ఆటోబయోగ్రఫీ..

## ప్రముఖులకు అందజేత





**జగత్యాల అక్టోబర్ 28 (ప్రజా మంటలు)** జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి, మాజీ ఎంపి, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్

మదుయాష్కి గౌడ్, ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ లను టీ పీసీసీ ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా కలిసి, రెండు దశాబ్దాలుగా గల్ఫ్ కార్మికుల కోసం పోరాటం చేస్తున్న తన జీవిత గాథను, గల్ఫ్ కార్మికుల సమస్యలను, "గల్ఫ్ గాయం" పుస్తకం రూపంలో ప్రజల ముందుకి తీసుకు వచ్చానని తెలిపారు. వీరితో పాటు, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు "గల్ఫ్ గాయం" పుస్తకాలను అందజేశారు.

రెండు దశాబ్దాలుగా గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, గల్ఫ్ కుటుంబాలను ఆదుకోవాలని పోరాటం చేస్తున్న చాంద్ పాషా జీవితం స్ఫూర్తిదాయకం అని చాంద్ పాషాను కొనియాడారు. ఈ సందర్భముగా గల్ఫ్ బాధితుల పక్షాన గత రెండు దశాబ్దంగా పోరాటం చేస్తున్న షేక్ చాంద్ పాషా రూపొందించిన "గల్ఫ్ గాయం లి ఇంకెన్నాల్లీ కన్నీళ్లు పుస్తకాన్ని మధు యాస్కి గౌడ్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు గల్ఫ్ గాయం' పుస్తకం అందించారు. ఈ సందర్భముగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల పక్షాన తన పోరాటానికి మద్దతుగా నిలిచిన ఎం పీ గా మధు యాష్కీ గౌడ్ 2008 నుండి 2014 వరకు పార్ల మెంటులో గల్ఫ్ బాధితుల పక్షాన గళం వినిపించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో మాత్రమే పాస్పోర్ట్ అఫిసులు ఉండేవని, మధు యాష్కీ గౌడ్ ప్రోత్సాహంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని అన్ని పాత జిల్లాల్లో పాస్ పోర్ట్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. మదుయాస్కీ గౌడ్ చోరవతో విదేశాలకు వెళ్లే వారి భీమా సౌకర్యం 5 లక్షల నుండి రు.10 లక్షలకు పెంచడం జరిగింది గుర్తు చేశారు.

2009 గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి కృషితో, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్ ఆర్ ఐ బోర్డ్ స్థాపించారు. అప్పుడే, ప్రస్తుత మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఎన్ ఆర్ ఐ శాఖ మంత్రిగా నియమించారన్నారు.

మొట్టమొదటగా అన్ని కలెక్టరేట్లలో ఎన్ ఆర్ ఐ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి 2014 లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎమ్మెల్యే గా గెలుపొంది, గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రు.5 లక్షల పరిహారం అందజేయాలని పోరాటం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని గల్ఫ్ బాధిత కుటుంబాలకు రు.5 లక్షల పరిహారం సాదించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.

స్వర్గీయ కొం రెడ్డి రాములు 2009 అసెంబ్లీలో వాదించి గల్ఫ్ బాదిత కుటుంబాలకు రు.1 లక్ష ఆర్థిక సాయం అందించేలా జీ 256 బిల్ పాస్ చేయించడం లో ప్రముఖ పాత్ర పోషించారు. రెండు దశాబ్దాలుగా ఈ ముగ్గురు కాంగ్రెస్ నాయకుల అండదండలతో తాను గల్ఫ్ సమస్యలపై పోరాటం చేస్తూ, ఒడిదుడుకులను అధిగమిస్తున్ననని చాంద్ పాషా అన్నారు. గల్ఫ్ లో నా ప్రత్యక్ష అనుభవంతో పాటు, గల్ఫ్ కార్మికుల కష్టాలు ప్రత్యక్షంగా చూసి, చలించిపోయానని,

తెలంగాణ ప్రజలకు గల్ఫ్ కష్టాలు కళ్లకు కట్టేలా ' గల్ఫ్ గాయం ఇంకెన్నాళ్లీ కన్నీళ్లు' పుస్తకం రాశానని షేక్ చాంద్ పాష అన్నారు.

# కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాల హెచ్.ఐ.వి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి నివారణపై అవగాహన

**హనుమకొండ అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :** యువత హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని, తాము సైతం తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగించాలని టి.బి హాస్పిటల్ ఐసీటీసి కౌన్సిలర్ రాపర్తి సురేష్, ఆర్.డి.ఎం.ఎం స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ ఇక్బాల్ పాషా సూచించారు.

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు టి.బి హాస్పిటల్, ఐ.సీ.టీ.సి, సంపూర్ణ సురక్ష కేంద్రం మరియు ఆర్.డి.ఎం.ఎం సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఐ.ఈ.సి. కాంపెయిన్‌లో భాగంగా హెచ్.ఐ.వి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధులపై అవగాహన సదస్సును కాకతీయ డిగ్రీ %ఙ% పీజీ కళాశాల, నక్కలగుట్ట లో నిర్వహించారు.



కళాశాల ప్రిన్సిపాల్ ఇ. రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి నాలుగు మార్గాల ద్వారా వ్యాపించవచ్చని, సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా, కలుషితమైన సూదులు, ఇంజక్షన్ల ద్వారా, పరీక్షించని రక్త మార్పిడిలో, హెచ్ఐవి ఉన్న తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు మాత్రమే అని వివరించారు. హెచ్ఐవి పేషెంట్లకు వివక్ష చూపకూడదని, వారి పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

అలాగే, హెచ్ఐవి ఉన్న వ్యక్తులకు ఉచిత పరీక్షలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి భయం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సేవలను పొందవచ్చని సూచించారు. క్షయ వ్యాధి వ్యాప్తి, సుఖ వ్యాధులు చికిత్స మరియు కండోమ్ ఉపయోగం పై వివరంగా అవగాహన కల్పించారు. ఈ వ్యాధుల గురించి మరింత తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నంబర్ 1097 ను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఔట్రిచ్ వర్కర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.డి.ఎం.ఎం. సంస్థ ఔట్రిచ్ వర్కర్లు ఎస్. అక్షర, అరుణ, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పద్మశ్రీ కనక రాజుకు ఘనంగా నివాలులర్పించిన సీనియర్ సిటిజన్లు

**కాగజ్ నగర్ అక్టోబర్ 28 (ప్రజా మంటలు) :** గుసాడీ కళాకారుడు పద్మశ్రీ కనక రాజుకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాఘజునగరు సీనియర్ సిటిజన్లు ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి, మౌనం పాటించి ఘనంగా నివాలులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా గుసాడీ నృత్యానికి గుర్తింపు తెచ్చిన ఘనత వారికే దక్కుతుందని, రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ బిరుదు పొందిన కనకరాజు మన జిల్లాకు చెందిన వారు కావడం జిల్లా వాసులకు గర్వకారణమనీ, వారి మరణం తీరని లోటని, వారి ఆత్మ కు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ఫోను ద్వారా మాట్లాడి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్బంగా నాయకులు నారాయణ, రమణయ్య, ఎస్ ఐ రామయ్య, కోటేశ్వర రావు, పురుషోత్తం, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు శ్రీ లక్ష్మీ నరసింహ ఫ్లయస్ సిమెంట్ బ్రిక్స్ విరాళం

కొడిమ్యాల అక్టోబర్ 26 ( ప్రజా మంటలు) : కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు గడ్డం చంద్ర మోహన్ రెడ్డి - కవిత (ప్యాక్స్ వైస్ చైర్మన్) కుమారుడు నితిన్ రెడ్డి కూతురు: ప్రీతిరెడ్డి "రాజ పోషకులుగా" రూ. 50,116=00/- విలువ గల సిమెంట్ ఇటుకలను ప్రహరీ గోడ కోసం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి వస్తు రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ తరఫున, భక్తుల తరఫున, గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



# పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని తపస్ వినతి

**ధర్మపురి అక్టోబర్ 28 (ప్రజామంటలు) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ నాలుగు డిఏలను వెంటనే చెల్లించాలని, అదేవిధంగా పిఆర్సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని పెండింగ్లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు మిగతా బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ తహసిల్దార్ గారికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమం లో తపస్ రాష్ట్ర బాద్యులు రొట్టె శ్రీనివాస్, జిల్లా బాద్యులు బండి మహేష్ మండల అధ్యక్షులు కాశెట్టి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్ మరియు జిల్లా మండల బాద్యులు శ్రీనివాసరావు, బక్క శెట్టి రవి బండి ప్రవీణ్ శీలం రాజేష్ మారంపల్లి రాజేష్ ,చల్ల కృష్ణ గడిపల్లి కిరణ్, కాసెట్టి వెంకటరమణ, కన్నం నాయుడు,పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై సమర్పించిన తపస్ వినతి

కొడిమ్యాల అక్టోబర్ 28 ( ప్రజా మంటలు) : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల మండల తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. పెండింగ్ బిల్లులు, కరువు భత్యం , పిఆర్సి అమలు వంటి సమస్యలపై తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న నాలుగు దశల ఉద్యమంలో భాగంగా భోజన విరామ సమయంలో తాసిల్దారు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు మాట్లాడుతూ, పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న కరువు బత్యాన్ని ప్రకటించాలని ,ఐదు డిఏలు పెండింగ్లో ఉంటే కేవలం ఒక డిఏ ప్రకటించి ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఇది సరైన పద్ధతి కాదని, పెండింగ్లో ఉన్న మిగతా బిల్లులన్నీ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యకులు ఏనుగు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకం రాజ గంగయ్య, జగిత్యాల జిల్లా కార్యదర్శి గోనెపల్లి శ్రీనివాస్, సహ కార్యదర్శి కల్యాణ్, మండల బాద్యులు ప్రవీణ్ రెడ్డి, మన్మథరెడ్డి ,బొమ్మ సురేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పాత, కొత్త అందరూ మళ్ళీ వోటు నమోదు చేసుకోవాలి

- ప్రైవేట్ ఉపాధ్యాయులకు, యజమానులకు న్యాయం చేస్తా
- నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయుల కు అండగా ఉంటా
- ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




సిరిసిల్ల అక్టోబర్ 28 (ప్రజా మంటలు) : కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేక నాకు గతంలోనే ఓటు ఉంది. అది పని చేస్తుంది అని అనుకుంటున్నారు. గతంలో ఉన్న ఓటు కూడా ఇప్పుడు రద్దయి ఉంటుందనే విషయం, అది ఇప్పుడు ఓటు వెయ్యడానికి పనికి రాదనే సంగతి చాలా మందికి తెలియడం లేదని, అందరూ కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు వివరించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మరియు రుద్రంగి మండలాలలో, తదితర ప్రాంతాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పర్యటించారు.

ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100కి పైగా ప్రైవేట్ పాఠశాలలున్నాయని, ప్రతి గల్లీలో ఉన్నటువంటి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలని, అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు. మీ అందరికి కూడా నా హామీ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీ గా గెలిపించి పెద్దల సభకి పంపించినట్లయితే నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ సత్వర నియామకాలు, జాబ్ కార్డు కానీ, పి ఎస్ సి దగ్గర గొడవగాని ఇట్లాంటి అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఎందుకంటే ఎంతోమంది పేద విద్యార్థులు విద్యా ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు ప్రిపేర్ అవవలసిన అవసరం ఉంటుంది అందరూ కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసి పుస్తకాలు కొనలేరు కాబట్టి ప్రతి లైబ్రరీలో కూడా వేలాది పుస్తకాలని వారికి అందుబాటులోకి తీసుకొచ్చి ఉచితంగా చదువుకొని ఉన్నత విద్యను ఉద్యోగాన్ని పొందే విధంగా సహకరిస్తానని తెలియజేశారు. అలాగే స్టడీ సెంటర్స్ కూడా ఏర్పాటుచేసి రిసోర్స్ పర్సన్స్ ద్వారా క్లాసెస్ చెప్పించి,మంచి ఉద్యోగాలు పొందేలా నిరుద్యోగులకు సహకరిస్తానని, ఉద్యోగులు రిటైర్ అయ్యేవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదు వాటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలియజేశారు. ఆ తర్వాత అనేక ప్రైవేటు విద్యాసంస్థలను, ప్రభుత్వ గురుకులాలను, మోడల్ స్కూల్ లను కలిసి అక్కడ ఉన్నటువంటి బోధన,బోధనేతర సిబ్బంది తోటి వారి సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ఉద్యోగస్తులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ విషయములో అనేక రకాలైన ఇబ్బందులని యాజమాన్యాలు ఎదుర్కొంటున్నాయి.

అదేవిధంగా విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు అందక వారు కూడా అనేక రకాలైనటువంటి ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు. మరి అటు యాజమాన్యాలకు,ఇటు విద్యార్థులకు వెంటనే స్కాలర్షిప్స్ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి బోధన,బోధనేతర సిబ్బందికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా మరియు జీవిత బీమా వచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోటి చర్చించి చర్చిస్తానని తెలియజేశారు.

అంతేకాకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తో పాటు, ప్రతి సంవత్సరం జాబ్ కాలండర్స్ వచ్చే విధంగా, త్వరితగతిన ఉద్యోగ నియామకాలు జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరైతే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో తమ ఓటుని నమోదు చేసుకోలేదో వారిని వెంటనే నమోదు చేసుకోవాలని, తనకి తమ సంపూర్ణ మద్దతుని అందించాలని కోరారు.

అక్కడి పట్టభద్రులు, పుర ప్రముఖులు స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మేము సైతం శేఖర్ రావు గారితో అని నినాదాలు చేశారు తమ సంపూర్ణమైనటువంటి మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటు నగేష్ ట్రస్మా రాష్ట్ర బాధ్యులు,
ట్రస్మా రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ట్రస్మా రాజన్న సిరిసిల్ల కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీగద గణేష్,
కరీంనగర్ జిల్లా ట్రస్మా కార్యనిర్వాహక అధ్యక్షులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, చందుర్తి మండల అధ్యక్షులు కొడగంటి గంగాధర్, ఉపాధ్యక్షులు ఏనుగుల కృష్ణ, పత్తిపాక నాగరాజు, రాజూరి సద్గుణ చారిబీ రుద్రంగి మండల ట్రస్మా అధ్యక్షులు ఎలిగేటి నరేష్, ఉపాధ్యక్షులు అంబాటి శ్రీనివాస్, బాబు నంబియా వీరితో పాటు వందలాది మంది ఉపాధ్యాయులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రస్మా బాధ్యులు, మీడియా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పట్టభద్రులు స్థానికులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం డీపీఆర్‌ను ఆమోదించింది కేసీఆరే

**- కమిషన్‌కు విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వివరణ**

హైదరాబాద్, (ప్రజా మంటలు): కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ఫైనల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

## ఆర్మీ వాహనంపై కాల్పులు

శ్రీనగర్ (ప్రజా మంటలు): జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్ర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. సోమవారం అఖ్నూర్ సెక్టార్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతానికి ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదని సమాచారం. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు పలు రౌండ్ల కాల్పులు జరిపారు. తర్వాత వారు అక్కడినుంచి పారిపోయారని ప్రాథమికంగా తెలుస్తోంది. తక్షణమే స్పందించిన ఆర్మీ వారికోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నాలుగురోజుల క్రితం ఇదే తరహాలో కాల్పులు జరిగాయి. ప్రముఖ పర్యటక ప్రాంతమైన గుల్‌మార్గ్ సమీపంలో నాగిన్ పోస్టు వైపు వెళ్తున్న ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిస్తోన్న ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. అంతేగాకుండా కొన్నిరోజుల క్రితం గాందర్‌బల్ జిల్లాలోని సోన్‌మార్గ్ ప్రాంతంలో ఓ సొరంగ మార్గం నిర్మాణ ప్రదేశంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనలపై ఆందోళన వ్యక్తమవుతోంది.






## కాంగ్రెస్ నాయకుణ్ణి కోల్పోవడం బాధాకరం

**మార గంగారెడ్డి కుటుంబ సభ్యుల పరామర్శ : మంత్రి శ్రీధర్ బాబు**

జగిత్యాల అక్టోబర్ 28 (ప్రజా మంటలు) : జగిత్యాల జిల్లాలవని జాబితాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుణ్ణి కోల్పోవడం దురాదృష్టకరమని, ఎన్నో ఏళ్లుగా పార్టీకి విధేయులుగా ఉన్న గంగారెడ్డి హత్యపై పూర్తి విచారణ జరిపించి, నే రస్తులను పట్టుకోని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రూరల్ మం. జాబితాపూర్ మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరమర్శించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ,జీవన్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మఖా?న్ సింగ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## పోషించని కొడుకుపై ఆర్డీవోకు తండ్రి ఫిర్యాదు..

జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : పోషించక,వేధింపులకు గురిచేస్తున్న కొడుకు,కోడలు పై మల్యాల మండలం రామన్నపేట కు చెందిన పంజాల దుంపేటి( 66) అనే వృద్ధ తండ్రి ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. సోమవారం ఈ సందర్భంగా ఆ తండ్రి ,సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు పంజాల లక్ష్మణ్ ,కోడలు కవిత నిరదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా భార్య లస్మవ్వ ను సైతం నా కొడుకు వేధింపులకు మానసిక క్షోభతో 3 ఏళ్ల కింద మరణించినట్లు చెబుతూ విలపించాడు. పెద్ద మనుషులు నా పోషణ నిమిత్తం ప్రతి 6 నెలలకు రూ.50 వేలు ఇవ్వాలని తీర్మానం చేసినా కొడుకు ఇవ్వకుండా నా స్వార్జిత రెండు గుంటలు భూమిని, కల్లు దుకాణం రూ.17 లక్షలకు అమ్ముకున్నాడని అట్టి డబ్బులు కూడా నాకు ఏమీ ఇవ్వలేదని,ఇంకా నాకున్న పొలం ఒక ఎకరం ను సైతం నా పోషణ ఖర్చుల కోసం అమ్ముకుండామని ప్రయత్నిస్తే అడ్డు పడుతున్నాడని,నా స్వార్జిత ఇంటిలోనే నా కొడుకు,కోడలు నివసిస్తు,నన్ను పోషించకుండా



కొట్టుతూ నానా వేధింపులకు గురిచేస్తున్న నా కొడుకు కోడలుతో ప్రాణ భయం ఉందని ,వారిని నా ఇంటిలో నుంచి వెళ్లగొట్టి ,నాకు పోషణ,వైద్య ఖర్చులు నా కొడుకు తో ఇప్పించాలని తగు చర్యలు నా కొడుకు,కోడలుపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను వెదుకున్నామన్నాడు.

ఈ విషయం ఆర్డీవో కేసు నమోదు చేశారని,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తనకు సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తండ్రి పంజాల దుంపేటి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆ సంఘ ప్రతినిధులు ప్రకాష్ రావు,విష్వనాథం,సతీష్ రాజ్,ఎం.డి.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలి

**ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్**

కోరుట్ల అక్టోబర్ 28 (ప్రజా మంటలు) : ఏబీవీపీ కోరుట్ల నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో, జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మణిదీప్ , మనీష్, నగర సంయుక్త కార్యదర్శి పవన్ , సాయి బ్రహ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు నాకు తెలుసు

**- మదర్ థెరెసా నిరుపేదల కోసం పని చేయాలని నన్ను ఆహ్వానించారు - ప్రియాంక**

వయనాడ్ (ప్రజా మంటలు): కేరళలోని వయనాడ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ మానవతా మూర్తి మదర్ థెరెసా తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.”మా నాన్న రాజీవ్ గాంధీ హత్య జరిగిన కొద్ది రోజులకు మదర్ థెరెసా మమ్మల్ని పలకరించడానికి ఇంటికి వచ్చారు. అప్పుడు నాకు 19ఏళ్లు. ఆమె వచ్చిన సమయంలో జ్వరంతో బాధపడుతున్నాను. అమ్మను పలకరించిన అనంతరం థెరెసా నా దగ్గరికి వచ్చి తలపై చేయి పెట్టి ఆశీర్వదించారు. నిరుపేదల కోసం పని చేయాలని నన్ను ఆహ్వానించారు. దాదాపు 6 సంవత్సరాల తర్వాత నేను వారి సంస్థతో కలిసి పని చేయడానికి వెళ్లాను. అక్కడ ఉన్న సోదరీమణులతో కలిసి బాత్రూంలు శుభ్రం చేయడం, వంట చేయడం వంటి పనులు చేశాను. అప్పుడే కష్టాల్లో ఉన్న వారికి సమాజం ఎలా చేయూతనందిస్తుందో తెలుసుకున్నాను. వారు పడే బాధలను కళ్లారా చూశాను. అదే విధంగా వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మీరు ఒకరికొకరు ఏ విధంగా సహాయపడ్డారో చూశాను. కష్టాల్లో ఉన్న తోటి వారికి సహాయం చేయాలనే మదర్ థెరెసా మాటలను మీరు రుజువు చేశారు” అని ఆమె పేర్కొన్నారు. వయనాడ్ ప్రజల ప్రేమకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటానని ప్రియాంక గాంధీ అన్నారు.

### పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో

# ప్రభుత్వం నిర్లక్ష్యం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!! ÷ూజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? ÷ూజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# లాభాల్లో మార్కెట్ సూచీలు

### సానుకూల సంకేతాలతో కొనుగోళ్ల మద్దతు

ముంబయి, అక్టోబర్ 28 (ప్రజా మంటలు): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో కొనసాగాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా గత కొన్ని రోజులుగా వరుస నష్టాలు చవిచూస్తున్న సూచీలు.. సోమవారం తిరిగి పుంజుకున్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో రాణిస్తున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్లు, నిఫ్టీ దాదాపు 300 పాయింట్ల మేర లాభపడడం గమనార్హం. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి సెన్సెక్స్ 909 పాయింట్ల లాభంతో 80,311.44 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ సైతం 234.75 పాయింట్ల లాభంతో 24,415.55 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్‌లో ఐసీఐసీఐ బ్యాంక్‌తో పాటు మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో కొనసాగు తున్నాయి. టెక్ మహీంద్రా, కోటక్ బ్యాంక్, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రం నష్టాల్లో కొనసాగుతున్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.5.7 లక్షల కోట్లు పెరిగి రూ.442.66 లక్షల కోట్లకు చేరింది. స్టాక్‌మార్కెట్ సూచీలు ఇటీవల వరుస నష్టాలు చవిచూశాయి. నిఫ్టీని పరిగణనలోకి తీసుకుంటే జీవనకాల గరిష్ఠాల నుంచి దాదాపు 8 శాతం మేర కుంగింది. ఇదే అవకాశంగా భావించి మదుపర్లు కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు జరపడం నేటి ర్యాలీకి కారణంగా అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.



ఆసియా మార్కెట్లు లాభాల్లో ప్రారంభమవడంతో దేశీయ మార్కెట్ సూచీలు అదే బాటలో పయనిస్తున్నాయి. జపాన్ నిక్కీ భారీ లాభాల్లో కొనసాగుతుండగా.. ఆస్ట్రేలియా, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లూ పాజిటివ్‌గా కదలాడుతున్నాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడమూ మరో కారణం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పటికీ.. చమురు, న్యూక్లియర్ వంటి వాటి జోలికిపోకపోవడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన కొంతమేర తగ్గింది. దీంతో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ సోమవారం 3 డాలర్ల మేర క్షీణించి 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన వైనం
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

# రాజ్‌పాకాలకు రెండ్రోజుల సమయమివ్వండి

హైదరాబాద్, (ప్రజా మంటలు): జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా,



జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

రాజ్ పాకాలకు పోలీసుల నోటీసులు

అంతకుముందు ఫాంహౌస్‌లో పార్టీ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బీఎన్ఎస్ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు మోకిల పోలీసులు తెలిపారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని.. నేడు విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. అడ్రస్ ప్రూఫ్, కేసుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. విచారణకు రాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులకు అందుబాటులోకి రాకపోవడంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో ఉన్న నోటీసులను రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివాసానికి అతికించారు. పోలీసుల నోటీసుల నేపథ్యంలో హైకోర్టును రాజ్ పాకాల ఆశ్రయించారు. అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన కోరారు.

- 11 నెలల పాలనలో అన్నీ మోసలే..
- హరీశ్ రావు మండిపాటు

# ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది

హైదరాబాద్, (ప్రజా మంటలు): రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా



ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷–డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

**ఆ పదిమందిని వెంటనే సర్వీసులోకి తీసుకోండి**

పది మంది పోలీసులను సర్వీస్ నుంచి తొలగించడంపై సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగించడం హేయమైన చర్య అని విమర్శించారు. తాను పోలీసు కుటుంబం నుంచి వచ్చానని, పోలీసుల కష్టాలు తనకు తెలుసని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారని ÷రైయ్యారు. అధికారం లేకుంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఇంకో మాటనా అని ప్రశ్నించారు. పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని, వారి ఆవేదన ఎందుకు అర్థం చేసుకోవడం లేదని నిలదీశారు. భేషజాలు పక్కన పెట్టి టీజీఎస్పీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 10 మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించు కోవాలని చెప్పారు. సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నేను పోలీసు కుటుంబం నుండి వచ్చిన. పోలీసుల కష్టాలు నాకు తెల్సు. ఇంట్లో భార్య, బిడ్డలు పడే బాధ నాకు తెలుసు.. అంటూ ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి గారు.. అధికారంలోకి వచ్చాక పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నలు గగుప్పించారు. 10 మందిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకొని, సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com